# AP NATIONAL GREEN CORPS

## APNGC CONDUCTED WORLD OZONE DAY ON 16-09-2017










# APNGC CONDUCTED THE PAINTING AND SLOGAN WRITING COMPETITIONS ON OZONE DAY (National Level Prize Winners) TO CREATE THE AWARENESS IN SCHOOL CHILDRENS ABOUT OZONE LAYER










# AP NATIONAL GREEN CORPS

## OZONE DAY COMPETITIONS IN 13 DISTRICTS OF AP

### 'ఓజోన్‌పొర పరిరక్షణతోనే మానవ మనుగడ'





విద్యార్థులు గీసిన చిత్రాలు

నంద్యాల (ఎడ్యుకేషన్): ఓజోన్ పొర పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని జిల్లా సైన్స్ కాంగ్రెస్ సమన్వయకర్త కుమార్ బాబు అన్నారు. అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం సందర్భంగా ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ ఆదేశాల మేరకు పట్టణంలోని గురురాజ పాఠశాలలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓజోన్ పొరపై విద్యార్థులకు చిత్రలేఖనం, నినాదాల పోటీలు నిర్వహించారు. కుమార్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు గీసిన చిత్రాలు ఆలోచింప చేశాయి. కార్యక్రమంలో గురురాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలిరెడ్డి, గురురాజ పాఠశాల డైరెక్టర్ శేఖరరెడ్డి, విషయ నిపుణుడు సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ దీపిక, శాస్త్రి, జయకర్, సుబ్రహ్మణ్యం, సుబ్బారావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సినవారు
ఈ సెల్ నెంబర్లను సంప్రదించగలరు

### 'ఓజోన్ పొర' పెయింటింగ్ పోటీలకు విశేష స్పందన

సీతమ్మధార: అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గ్రీన్ కోర్ సంస్థ ఆధ్వర్యంలో ఓజోన్ పొర రక్షణపై సీతమ్మధారలోని వసంతబాల పాఠశాలలో ఆదివారం రాష్ట్ర స్థాయి చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ కృష్ణమూర్తి పోటీలను ప్రారంభించారు. వీటికి విశేష స్పందన లభించింది. నగరంలోని పలు పాఠశాలలకు చెందిన 240 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థులు తమ సృజనాత్మకతకు అద్దం పట్టే విధంగా చిత్రాలు వేశారు. ఓజోన్ పొరను మానవుడు ఎలా దెబ్బతీస్తున్నాడు, దాని వల్ల సంభవించే పరిణామాలు, నివారణకు ఏం చేయాలి అనే అంశాలపై విద్యార్థులు అర్థమయ్యేలా చిత్రాల ద్వారా చూపించారు. వీటన్నింటినీ చెన్నైలోని కార్యాలయానికి పంపించనున్నామని నిర్వాహకులు తెలిపారు. వారు ఐదుగురు విజేతల్ని ఎంపిక చేస్తారని కో ఆర్డినేటర్ ఉషారాణి తెలిపారు. ఎంపికైన వారికి ఈ నెల 16న స్టూడియోలో బహుమతులు ప్రదానం చేస్తారని పేర్కొన్నారు.



పోటీల్లో పాల్గొన్న పాఠశాలల విద్యార్థులు

సాక్షి పశ్చిమగోదావరి | సోమవారం | సెప్టెంబర్ | 11 | 2017 7

### విద్యార్థులకు 'ఓజోన్' పోటీలు

ఏలూరు (ఆర్ఆర్ పేట) : ఓజోన్ పొర పరిరక్షణపై అందరికీ అవగాహన కల్పించడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ గ్రీన్‌కోర్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆదివారం పోటీలు నిర్వహించారు. స్థానిక జీఎంసీ బాలయోగి సైన్స్ పార్కులో 'సూర్యుని పరిరక్షణలో అన్ని జీవులు' అంశంపై చిత్రలేఖనం, నినాదాలు పోటీలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 145 మంది విద్యార్థులు పోటీలకు హాజరయ్యారు. పోటీల అనంతరం చిత్రలేఖనం, నినాదాల ప్రతులను మూల్యాంకనం నిమిత్తం ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్‌కోర్ రాష్ట్ర కార్యాలయానికి పంపామని ఆ సంస్థ జిల్లా సమన్వయకర్త ఐఎస్ఎల్ రామలక్ష్మి తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.7,500, తృతీయ బహుమతిగా రూ.5 వేలు, ప్రోత్సాహక బహుమతులుగా ఇద్దరికి రూ.2 వేలు చొప్పున అందిస్తామన్నారు. జిల్లా సైన్స్ అధికారి సీహెచ్ఆర్ఎం దొరబాబు, జిల్లా సైన్స్ సమన్వయకర్త టి.అప్పారావు, అకడమిక్ సమన్వయకర్త వి.మురళీకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులు 190మంది ... తెలిపారు.



12 విజయనగరం
సోమవారం 11 సెప్టెంబరు 2017

### ఓజోన్ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

జిల్లా విద్యాశాఖ, ఎన్‌జీసీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు

గజపతినగరం రూరల్: ఓజోన్ పొరను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని ఎన్‌జీసీ జిల్లా సమన్వయకర్త తంగేటి శంకరరావు అన్నారు. స్థానిక పుర్ల గ్రీన్ స్కూల్లో ఆయన ఆదివారం మాట్లాడుతూ జిల్లా స్థాయి ఓజోన్ పొర అవశ్యకతపై డ్రాయింగ్, స్లోగన్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటిలో ప్రతిభ కనబరిచిన ఐదుగురిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ రూ.7,500, తృతీయ బహుమతిగా ఐదు వేల రూపాయలు చొప్పున పారితోషికం అందిస్తామని తెలిపారు. అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సెప్టెంబర్ 16న పురస్కరించుకొని రాష్ట్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ, ఎన్‌జీసీ సంయుక్తంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈపోటీలకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు.



చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం